


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

10 ఏప్రిల్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## ఇంటర్ ఫలితాలపై అపోహలు వద్దు.. షెడ్యూల్ ప్రకారమే విడుదల: విద్యాశాఖ

ఫలితాల ఆలస్యంపై సోషల్ మీడియాలో ప్రచారానికి ఖండన

నిర్ణీత విధానంలోనే ప్రకటన జరుగుతుందన్న అధికారుల స్పష్టం



ఏపీ, తెలంగాణకు ఆదాయపన్ను ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్

## సురేశ్ బత్తిని

సీబీడీటీ ఉత్తర్వులతో బాధ్యతల మార్పు

మోరంపూడి అనిల్ కుమార్ స్థానంలో నియామకం




## డిజిటల్ చెల్లింపులకు బ్రేక్..

10 వేలపై లావాదేవీలకు గంటపాటు నిలిపివేత ప్రతిపాదన

డిజిటల్ మోసాల పెరుగుదలపై ఆర్బీఐ ఆందోళన

లావాదేవీ రద్దుకు వినియోగదారులకు అదనపు అవకాశం

కాళేశ్వరం బరాజ్‌లకు

# తక్షణ మరమ్మతులు

సీఎం రేవంత్ ఆదేశాలతో వేగం పెంచే చర్యలు

ఎన్డీఎస్ఏ సూచనల మేరకు పనులు పూర్తి చేయాలి

ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో పర్యవేక్షణ

వర్షాకాలానికి ముందే పరీక్షలు పూర్తి చేయాలన్న ఆదేశం

మేడిగడ్డలో 500 బోరు హోల్స్‌కు ప్రణాళిక

డిసెంబర్ వరకు పనులకు పూర్తి షెడ్యూల్

నిధుల కొరత లేకుండా హామీ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలక బరాజ్‌ల మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర దృష్టి సారించింది. ప్రాజెక్టులోని మూడు బరాజ్‌లను వెంటనే పునరుద్ధరించి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలను కచ్చితంగా పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో జరిగిన సమీక్షలో సీఎం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టు మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రతి దశను సమగ్రంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగా సంబంధిత అన్ని ఏజెన్సీలను అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో సమన్వయం కీలకమని పేర్కొంటూ నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్,

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్‌కు గుడ్‌బై... బీఆర్ఎస్ వైపు జీవన్‌రెడ్డి

కేటీఆర్‌తో భేటీ తర్వాత కీలక ప్రకటన

కేసీఆర్‌తో పనిచేసే చాన్స్ దక్కిందంటూ ఆనందం

జగిత్యాలలో గంటకు పైగా సాగిన సమావేశం

శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్

బీఆర్ఎస్‌తో కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి

కీలక నేతల సమక్షంలో రాజకీయ మార్పు

జగిత్యాల : జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రయాణంలో కీలక మలుపు తీసుకున్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటిస్తూ, తన శేషజీవితంలో ఆ పార్టీతో కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాల్లో

(మిగతా 2వ పేజీలో)



తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని

## సీఎం రేవంత్ ఒప్పుకున్నారు: హరీశ్

రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసుల అంశం ప్రస్తావన

అధికారుల చర్యలపై వివరణ కోరిన హరీశ్‌రావు

అసెంబ్లీలో మంత్రి స్పందించలేదేమిటని ప్రశ్న

నాదర్‌గుల్ భూముల వ్యవహారంపై నిలదీత

హైడ్రా చర్యలపై సందేహాలు వ్యక్తం

హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన మంత్రి పొంగులేటిపై విమర్శలు చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అనుమతులు లేకుండానే నడుస్తోందని అధికారులు గుర్తించి నోటీసులు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు

(మిగతా 2వ పేజీలో)

## భూ రికార్డులకు డిజిటల్ కవచం... తారుమారుకు చెక్: సీఎం చంద్రబాబు

కరెన్సీ స్థాయి భద్రతతో కొత్త పాస్‌పుస్తకాల రూపకల్పన

బ్లాక్‌చైన్, క్యూఆర్ కోడ్‌తో రికార్డుల రక్షణకు కొత్త విధానం

2027 నాటికి 1.12 కోట్ల పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ లక్ష్యం

'రీ సర్వే 2.0'తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

22ఏ జాబితా ప్రక్షాళనతో భూయజమానులకు ఊరట

ఆటోమ్యూటేషన్‌తో కార్యాలయాల చుట్టూ తిరుగుడు ముగింపు

గత ప్రభుత్వంపై విమర్శలు... భూ వ్యవస్థను దెబ్బతీశారన్న ఆరోపణ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో భూ రికార్డుల వ్యవస్థను పూర్తిగా సంస్కరించి ప్రజలకు భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది ప్రజల జీవనాధారం, భద్రతకు ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలకడమే లక్ష్యంగా 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. భూ రికార్డుల భద్రతకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని, కరెన్సీ నోట్లకు ఉపయోగించే స్థాయి టెక్నాలజీని కొత్త పాస్‌పుస్తకాలలో ప్రవేశపెట్టామని తెలిపారు. రికార్డులు తారుమారు కాకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అదనంగా, భూ యజమానులు తమ ఆధార్, ఈ-కేవైసీ ఆధారంగా రికార్డులను లాక్ చేసుకునే

(మిగతా 2వ పేజీలో)



## భారీగా ఓటేసిన కేరళ

ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

78.12 శాతం ఓటింగ్‌తో ప్రజాస్వామ్య పండుగకు జోష్

గత ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ నమోదు

మహిళలు, యువత భారీగా పాల్గొన్న ఓటింగ్ ప్రక్రియ

అధిక ఓటింగ్‌పై పార్టీలకు తమతమ లెక్కలు

పుదుచ్చేరిలో చరిత్రాత్మకంగా 89.87% పోలింగ్

అస్సాంలోనూ భారీ స్పందన... 85% దాటిన ఓటింగ్

దేశవ్యాప్తంగా ఎన్నికల వేడిలో ప్రజల భాగస్వామ్యం స్పష్టం

తిరువనంతపురం: కేరళలో జరిగిన 16వ అసెంబ్లీ ఎన్నికలు భారీ ఓటర్ ఉత్సాహంతో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈసారి మొత్తం 78.12 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. గత ఎన్నికలతో పోలిస్తే అధిక శాతం నమోదవడం రాజకీయ పార్టీలకు

(మిగతా 2వ పేజీలో)

# నిరుపేద కుటుంబంలో పుట్టి అపారమైన ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సంస్థాన్ ముద్దుబిడ్డ.

**- 10, ఇంటర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ తండ్రి వ్యాపారం లో సహాయపడుతూ పోటీ పరీక్షల్లో నెగ్గిన ఆణిముత్యం.!**

**- నా గెలుపుకు నా కుటుంబం - నా మిత్రుల సహాయం మర్చిపోను - చిలువేరు అనిల్ కుమార్**




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన శాలివాహన కుటుంబంలో చిలువేరు యాదయ్య- లక్ష్మమ్మ దంపతులకు పుట్టిన ముద్దుబిడ్డ అపారమైన ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగం సాధించి సంస్థాన్ నారాయణపూర్ కే పేరు తెచ్చిన ఆణిముత్యం.!

### చిలువేరు అనిల్ కుమార్ విద్యాభ్యాసం

జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 10.వ తరగతి, మోడల్ స్కూల్ లో 11వ తరగతి చదువుతున్న సమయంలో వారి నాన్న నడిపే వ్యాపారం టెంట్ హౌస్ నడుపుకుంటూ ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో డిగ్రీ లో కెమిస్ట్రీ తీసుకొని పురాణపుల్ కాలేజీ లో చదివి, పి.జి వనస్థలిపురం సిద్ధార్థ పీజీ కళాశాలలో చదివి తమ కుటుంబ సభ్యుల సహకారంతో- మిత్రుల సహకారంతో నేడు ఎక్సైజ్ కస్టమ్స్ డిపార్ట్మెంట్ లో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇన్ సిబిఐ సి లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన చిలువేరు అనిల్ కుమార్

### చిలువేరు అనిల్ కుమార్ మాట్లాడుతూ

నేను జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్న అని చెప్పుకోవడంలో ప్రౌడ్ గా ఫీల్ అవుతున్న, 10.వ తరగతి లోనే ఉన్నత చదువులు చదివితే లైఫ్ ఎంతో బాగుంటుందని జి హెచ్ ఎం సిహెచ్ నర్సింగరావు సార్ చాలా చెప్పేవారు. మా పాఠశాల మౌలిక వసతులు కల్పనలో ఎస్ఎంసి చైర్మన్ గొల్లూరి గణేష్ సాగర్ సేవలు, పాఠశాలకు వచ్చే అతిథుల మోటివేషన్ క్లాసులు,



అమృత చారి చెప్పిన క్లాసులు నాకు ప్రిపరేషన్ చేశాయని అన్నారు

ఎక్సైజ్ కస్టమ్స్ డిపార్ట్మెంట్లో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇన్ సిబిఐ సి లో ఉద్యోగం సాధించిన చిలువేరు అనిల్ కుమార్ ను అభినందించిన పూర్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గణేష్ సాగర్ ,గ్రామ సర్పంచి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పలు పార్టీల నాయకులు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సంస్థాన్ పత్రికా ప్రతినిధులు, జెడ్ పి హెచ్ ఎస్ పూర్వ విద్యార్థులు, పూర్వ ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు చేరువేరు అనిల్ కుమార్ కు అభినందనలు తెలిపారు

# ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.....

**- కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా ఆసుపత్రిలో రూ. 40.50 కోట్లతో 100 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.**





ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 100 పడకల నూతన క్రిటికల్ కేర్ విభాగం భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ మరియు టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధి. కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి డాక్టర్ క్రిస్టినా , డీ.ఎమ్.ఎచ్.ఓ. శ్రీమతి లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ వెంకట్ రెడ్డి , తహసీల్దార్ మహి పాల్ రెడ్డి , పలువురు నాయకులు, అధికారులతో కలిసి పనులకు భూమి పూజ చేసి, శిలాఫల కాన్ని ఆవిష్కరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య రంగ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్ణీత కాలవ్యవధిలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. 100 పడకల ఈ క్రిటికల్ కేర్ విభాగం అందుబాటులోకి వస్తే, అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స ఇక్కడే లభిస్తుందని, దీనివల్ల పెద్దాసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, కాకి నిర్మల, కరీం లాలా, మారబోయిన రాజు యాదవ్, రాజేష్ యాదవ్, షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, కే. శివ కుమార్, ప్రసాద్ రావు, సందీప్, మాధవరావు, రమేష్, డా. మల్లేష్, ఫోటోగ్రాఫర్ గణేష్, బసవ రాజు, గణపతి, రవి శంకర్ నాయక్, దిలీప్, డా. రమేష్, గొల్లెం యాదగిరి, వెంకటేష్, గిరి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, సత్తిబాబు, రవీందర్ రెడ్డి, సంజు, వసీం, తేజ రెడ్డి మరియు స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మసీద్ బండలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం..

**- రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : గురువారం రోజు మసీద్ బండలో బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్ల సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు ,రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణంరాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్

**- భవన ప్రారంభోత్సవం..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ మిర్రర్ :కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబసంక్షేమ ,సైన్స్, టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా , డి ఎం లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దా ర్ మహిపాల్ రెడ్డి , తాజామాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన తర్వాత కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పిఎసి చైర్మన్ గాంధీ సందర్శించారు.వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలపై అపోహలు వద్దు.. షెడ్యూల్ ప్రకారమే విడుదల: విద్యాశాఖ

### ఫలితాల ఆలస్యంపై సోషల్ మీడియాలో ప్రచారానికి ఖండన

హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాలను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారనే ప్రచారంపై తెలంగాణ విద్యాశాఖ స్పష్టమైన వివరణ ఇచ్చింది. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఖండించింది. ఫలితాల ప్రకటన ఎప్పటిలాగే నిర్ణీత విధానంలో, షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని పేర్కొంది. ఇంటర్ ఫలితాలు ప్రతీసారి ఏప్రిల్ మొదటి వారంలోనే విడుదల అవుతాయని జరుగుతున్న ప్రచారం తప్పుదారి పట్టించేలా ఉందని విద్యాశాఖ తెలిపింది. రాష్ట్ర ఏర్పాటైనప్పటి నుంచి గత సంవత్సరాల వరకు ఫలితాలు విడుదలైన తేదీలను ఉదాహరణగా చూపుతూ స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా 'ఫ్యాక్ట్ చెక్' వేదిక ద్వారా వివరాలు వెల్లడించింది. గత సంవత్సరాల్లో ఫలితాల విడుదల తేదీలను పరిశీలిస్తే, ప్రతి ఏడాది ఒకే సమయంలో ప్రకటించలేదని తెలుస్తుందని అధికారులు తెలిపారు. 2014లో మే 3న, 2015, 2016లో ఏప్రిల్ 22న, 2017లో ఏప్రిల్ 16న, 2018లో ఏప్రిల్ 13న, 2019లో ఏప్రిల్ 18న ఫలితాలు విడుదల య్యాయి. అలాగే 2021, 2022లో జూన్ 28న, 2023లో మే 4న, 2024లో ఏప్రిల్ 24న, 2025లో ఏప్రిల్ 22న ఫలితాలు ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఫలితాల విడు దల తేదీ పూర్తిగా సమాధాన పత్రాల మూల్యాంకనం, ఇతర పరిపాలనా అంశాలపై ఆ ధారపడి ఉంటుందని విద్యాశాఖ పేర్కొంది. మూల్యాంకన ప్రక్రియ పూర్తయ్యే సమయం అనుసరించి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని వివరించింది. అందువల్ల ప్రతి ఏడాది తేదీల్లో మార్పులు సహజమని స్పష్టం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారికంగా విద్యాశాఖ విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించింది. సోషల్ మీడియాలో ప్రసారం అవుతున్న అసత్య ప్రచారాలను నమ్మకూడదని హెచ్చరించింది. సరైన సమాచారం కోసం అధికారిక వేదికలను అనుసరించడం ద్వారా అపోహలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది.

# తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ ఒప్పుకున్నారు: హరీశ్

సరైనవా, లేక మంత్రి చెప్పింది సరైనదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకవేళ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు నిజమైతే, ఆ సమయంలో అసెంబ్లీలో మంత్రి ఎందుకు స్పందించలేదని కూడా ఆయన అడిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించి నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు జారీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సందేహాలు వ్యక్తం చేశారు. అలాగే ఈ అంశంపై పూర్తిస్థాయి వివరణ అవసరమని సూచించారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, ఆ భూములు ప్రభుత్వానికి చెందినవే అయితే గత రెండున్నరేళ్లుగా ఎందుకు స్వాధీనం చేసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ విషయంలో సంబంధిత అధికార సంస్థలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కూడా నిలదీశారు. హైడ్రా చర్యలపై కూడా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. పేదల ఇళ్లపై చర్యలు తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని, ఇతర అంశాల్లో అదే స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారా అనే విషయంపై ప్రశ్నలు లేవనెత్తారు. మొత్తంగా మంత్రి కంపెనీ వ్యవహారం, నాదర్‌గుల్ భూముల అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని హరీశ్‌రావు అభిప్రాయపడ్డారు.

# ఏపీ, తెలంగాణకు ఆదాయపన్ను ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేశ్ బత్తిని

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఆదాయపన్ను శాఖలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ రెండు రాష్ట్రాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌గా సురేశ్ బత్తిని నియమితులయ్యారు. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న మోరంపూడి అనిల్ కుమార్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సురేశ్ బత్తిని గతంలో హైదరాబాద్ రీజియన్‌లో చీఫ్ కమిషనర్‌గా పనిచేసి విస్తృత అనుభవం సంపాదించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పన్ను పరిపాలన, ఆదాయ వసూళ్ల విధానం, శాఖాపరమైన వ్యవస్థపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఈ అనుభవం ఆయనకు కొత్త బాధ్యతల్లో ఉపయోగపడనుందని అధికారులు భావిస్తున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పదవి ఆదాయపన్ను శాఖలో అత్యున్నత స్థాయికి చెందినదిగా గుర్తింపు పొందింది. ఈ హోదాలో పన్ను వసూళ్ల లక్ష్యాలను పర్యవేక్షించడం, శాఖలో సమన్వయం కల్పించడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయించడం వంటి బాధ్యతలు ఉంటాయి. అలాగే పన్ను చెల్లింపుదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం కూడా ఈ పదవిలో ముఖ్య కర్తవ్యంగా ఉంటుంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో ఆదాయపన్ను వసూళ్లు, డిజిటల్ పన్ను వ్యవస్థ విస్తరణ వంటి అంశాలు ప్రాధాన్యత పొందుతున్న నేపథ్యంలో సురేశ్ బత్తిని నియామకం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఆయన అనుభవం, పరిపాలనా నైపుణ్యం వల్ల శాఖ పనితీరు మరింత మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా ఈ నియామకం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదాయపన్ను శాఖ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని, పన్ను వ్యవస్థలో పారదర్శకత, సేవల నాణ్యత పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో కాల్పుల విరమణపై అనిశ్చితి

వాషింగ్టన్: పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అమల్లోకి వచ్చిన రెండు వారాల కాల్పుల విరమణ సందిగ్ధ పరిస్థితుల్లో కొనసాగుతోంది. ఒకవైపు లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రకటిస్తుండగా, మరోవైపు ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. కాల్పుల విరమణ నిజంగా అమల్లో ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తరువాత కూడా ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని తాత్కాలికంగా మూసివేయడంతో చమురు రవాణాపై ప్రభావం పడింది. ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మరోవైపు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్ దేశాలు తమ గగనతలంలో ఎలాంటి శత్రు క్షిపణులు, డ్రోన్లు చొరబడలేదని ప్రకటించాయి. పాకిస్తాన్‌లో జరగబోయే చర్చల ఫలితంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. చర్చలు విఫలమైతే మళ్లీ తీవ్ర దాడులు జరిగే అవకాశముందనే ఆందోళన వ్యక్తమవుతోంది. లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఇజ్రాయెల్‌తో చర్చలకు సిద్ధమని ప్రకటించగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా నేరుగా చర్చలు జరపడానికి అంగీకరించారు. హెజ్‌బొల్లా ఆయుధాలు విడిచిపెట్టాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం మాత్రం కఠిన వైఖరినే కొనసాగిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆగకపోతే తీవ్ర ప్రతిదాడులు తప్పవని హెచ్చరించింది. హార్మూజ్ జలసంధిపై నియంత్రణ కోరే అవకాశం ఉందని అంచనా. ఇదే సమయంలో చమురు ధరలు పెరుగుతూ, బ్రెంట్ ధర బ్యారెల్‌కు 98 డాలర్లకు చేరింది. శనివారం ఇస్లామాబాద్‌లో జరగనున్న చర్చల్లో ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య కీలక అంశాలు చర్చకు రానున్నాయి. అణు సామర్థ్యం, క్షిపణి ప్రోగ్రామ్‌లు, హార్మూజ్ నియంత్రణ వంటి అంశాలు ప్రధానంగా నిలవనున్నాయి. ఇక లెబనాన్‌పై జరిగిన భారీ దాడుల్లో మరణాల సంఖ్య 303కు పెరిగింది.




ఒకప్పుడు కాలర్ అనేది అమెరికన్ డాలర్ కంటే విలువైంది. దానిపై సర్వహక్కులూ మగవాడికే ఉండేవి. కాలర్ ఎగరేస్తూ జెండా ఎగరేసినంత గొప్పగా ఫీల్ అయ్యేవాడు. ఇప్పుడు మహిళల ఫ్యాషన్‌లోనూ కాలర్ ఓ భాగమై కూర్చుంది. డ్రెస్ డిజైనర్లు మెలితిరిగిన కాలర్లతో మ్యాజిక్ చేస్తున్నారు. జువెలరీలోనూ భాగం చేస్తున్నారు. ఊలుతోనో, పూసలతోనో హ్యాండ్‌మేడ్ కాలర్ నెక్లెస్ తయారు చేస్తున్నారు. రంగుల హంగులో అవి నవరత్న హారాలతో పోటీపడతాయి. ధర చౌక. ప్రతి సందర్భానికి ఓ హారం కొనుక్కోవచ్చు. మహా తేలిక. ఎంతసేపు ధరించినా చికాకుగా ఉండదు. జపనీస్ పూసలతోనూ అందుబాటులోకి వస్తున్నాయి. కొంత యాంటిక్ లుక్ కూడా తోడవుతున్నది.

# కాలర్ ఎగరేద్దాం



# అసలు తేయాకు ఎలా పుట్టింది?

తేనీరులో రకరకాల వెరైటీలు ఉన్నట్టే.. తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ

# త్రీడీ రింగ్స్





కళ్ల ముందు త్రీడీ ప్రపంచం కనిపించడం, వర్చువల్‌గా త్రీడీ లోకాన్ని చూడటం, వస్తువుల్ని త్రీడీ ప్రింటింగ్‌లో సృష్టించడమే కాదు%ూ% ఇప్పుడు ఉంగరాలూ త్రీడీ తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. అంగుళీకాల్లో అమరే ఏనుగులూ, చిలుకలూ, నెమళ్లను ఏకంగా త్రీడీ బొమ్మలా పైకి వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు డిజైనర్లు.'త్రీడీ ఫింగర్ రింగ్స్' ఇప్పుడు ఉంగరానికి కొత్త సింగారం! రోజు వారీ ఆభరణాల్లో అగ్రస్థానం అంగుళీకానిదే. పెద్దగా నగలని ఇష్టపడని వాళ్లు కూడా ఉంగరాన్ని గారం చేస్తారు. నాజూగ్గానైనా సరే ఆ నగను అభిమానంగా ధరిస్తారు. ఇక, ఇప్పుడు స్టేట్‌మెంట్ రింగ్‌ల కాలం నడుస్తున్నది. ప్రత్యేకసందర్భాల కోసం, విభిన్నమైన దుస్తుల మీదకి ధరించే ఉంగరాలు పెద్ద సైజులో, రంగులూ, రాళ్లతో చూడగానే ఆకట్టుకునేలా కనిపిస్తాయి. పట్టు చీరల మీదికైనా, వన్‌పీస్‌ల పైకైనా స్టేట్‌మెంట్ రింగ్ డిఫరెంట్ లుక్ ఇస్తుంది. అందుకే ఇవి అన్ని వయసుల వాళ్లనూ కట్టిపడేస్తున్నాయి. వాటిలో విభిన్నంగా, ఇప్పుడు త్రీడీ ఫింగర్ రింగ్స్ అబ్బుర పరుస్తున్నాయి.